# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-3 2, జనవరి, 2015

టిఆర్ఎస్ యూత్ వింగ్ ఆధ్వర్యంలో రూపొందించిన టిఆర్ఎస్ పార్టీ డైరీ మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుక్రవారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ యాప్‌లో ప్రభుత్వ అధికారులు, కార్యాలయాలు, టిఆర్ఎస్ పార్టీ, మీడియా, అత్యవసర విభాగాల ఫోన్ నెంబర్లు, ఇతర సమాచారం పొందుపర్చారు. ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ అధ్యక్షుడు బొంతు రామ్మోహన్, స్టేట్ కో ఆర్డినేటర్ ధర్మేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ డైరీని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుక్రవారం సచివాలయంలో ఆవిష్కరించారు. డైరీతో పాటు క్యాలండర్, టేబుల్ క్యాలండర్లను కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ పునర్‌నిర్మాణంలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ యం.నరేందర్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎన్.శంకర్, ప్రధానకార్యదర్శి జి.లక్ష్మినారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి శోభన్‌బాబు, కోశాధికారి యూసుఫ్‌మియా తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా పరిషత్ డైరీని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుక్రవారం సచివాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరీంనగర్ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమా, మంత్రులు ఈటెల రాజేందర్, కె.తారకరామారావు, టి.హరీష్‌రావు, పార్లమెంటరీ కార్యదర్శి వి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టియు) డైరీని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుక్రవారం సచివాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఛాడ వెంకట్‌రెడ్డి, ఎస్టీయు అధ్యక్షుడు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి భుజంగరావు, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

సిపిఆర్ఒ టు సిఎం